
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 16 మే 2026
పేజీలు : 8

## శ్రీరాంపూర్ ఏరియాలో మల్టీడిపార్ట్మెంట్ సమావేశాలకు సన్నాహక సమీక్ష



# మంచిర్యాల వాహన దారులకు
# కోల్‌బెల్ట్ కార్మికులకు భారీ షాక్!!

మంచిర్యాల జిల్లా, కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలకు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు భారీ షాక్‌గా మారింది. శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలతో వాహనదారులు, కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలపై ఇంధన ధరల పెంపు మరింత భారం మోపిందని పలువురు వాపోతున్నారు. మంచిర్యాలలో పెట్రోల్ లీటర్ ధర నిన్నటి వరకు 108.50 ఉండగా, శుక్రవారం నుంచి 111.89కు చేరింది. అంటే ఒక్క లీటర్‌పై రూ.3.39 పెరిగింది. అదే విధంగా డీజిల్ ధర లీటర్‌కు 96.08 నుంచి 99.92కు పెరిగి రూ.3.84 అదనపు భారం పడింది. ఒక్కసారిగా ఇంత భారీగా ధరలు పెరగడం ప్రజలను అవాక్కయ్యేలా చేసింది.




## సీఎం పేరులో తప్పులు:
## ఆసిఫాబాద్ మున్సిపల్ నిర్లక్ష్యంపై ఆగ్రహం

కుమురంభీం ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాల ఆవిష్కరణలో అధికారుల నిర్లక్ష్యం బట్టబయలైంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి పేరును ఒక్కో శిలాఫలకంపై ఒక్కో విధంగా ముద్రించడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఒకే ప్రాంతంలో పక్కపక్కనే ఏర్పాటు చేసిన శిలాఫలకాల్లో ఒకదానిపై 'ఏనుమూల' అని, మరొకదానిపై 'అనుముల' అని రాయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)
పి. చంద్రయ్య



# నేడు ( 16 న) శనీశ్వర జయంతి

## శనీశ్వరుడు అత్యంత ప్రభావశాలి

**మంచిర్యాల, 15, మే (ప్రజా జ్యోతి):**నేడు ( 16 న) శనీశ్వర జయంతి సందర్భంగా శనీశ్వరుడు అత్యంత ప్రభావశాలి శనీశ్వరుడి గురించి విశేషాలు . హిందూ ధర్మంలో నవగ్రహాలలో అత్యంత ప్రభావవంతమైన గ్రహదేవతగా భావించబడే దేవుడు శనీశ్వరుడు. ఆయనను కర్మఫలదాతగా, న్యాయాధిపతిగా భావిస్తారు. మనుషులు చేసిన మంచి--చెడుల ప్రకారం ఫలితాలు ప్రసాదించే దేవుడిగా శనిదేవునికి విశేష స్థానం ఉంది. శనీశ్వరుని జన్మదినాన్ని "శనీశ్వర జయంతి" లేదా "శని జయంతి"గా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పర్వదినం వైశాఖ అమావాస్య నాడు వస్తుంది. శనీశ్వర జయంతి రోజు భక్తులు ఉపవాసం ఉండి, తైలాభిషేకం చేసి, నల్ల నువ్వులు, నల్ల బట్టలు, ఇనుము వంటి దానాలు చేస్తారు. ఈ పూజల ద్వారా శని దోషాలు తొలగి, ఆయురారోగ్యాలు, శాంతి, ఐశ్వర్యం లభిస్తాయని విశ్వాసం. పురాణాల ప్రకారం సూర్యదేవుడు మరియు ఆయన భార్య ఛాయాదేవికి జన్మించినవారే శనీశ్వరుడు. శని జన్మించినప్పుడు ఆయన తల్లి కఠిన తపస్సు చేయడం వల్ల శనికి గాఢ నీలవర్ణం వచ్చింది అని కథనం. శనిదేవుడు జన్మించిన వెంటనే తన దృష్టి సూర్యునిపై పడటంతో సూర్యుని కాంతి తగ్గిందని పురాణాల్లో చెప్పబడింది. అందువల్ల శనిదృష్టి ఎంతో ప్రభావవంత మైనదిగా భావిస్తారు. శని భగవానుడు తపస్సు, నియమం, న్యాయం, కర్మఫల సిద్ధాంతానికి ప్రతీక. ఎవరైనా అహంకారం, అన్యాయం, పాపకార్యాలు చేస్తే వారికి తగిన ఫలితాన్ని ఇస్తాడని నమ్మకం. శని భగవానుడు భయంకరుడు మాత్రమే కాదు; ధర్మాన్ని పాటించే వారికి అనుగ్రహదాత కూడా. కష్టపడి పనిచేసే వారికి విజయాన్ని ప్రసాదిస్తాడని జ్యోతిష్యశాస్త్రం చెబుతుంది. శని ప్రభావం మనుషుల జీవితంలో సహనం, క్రమశిక్షణ, ఆత్మపరిశీలనను పెంచుతుంది. జ్యోతిష్యంలో "ఏలినాటి శని", "అష్టమ శని", "అర్ధాష్టమ శని"




వంటి కాలాలను ముఖ్యంగా పరిగణిస్తారు. ఈ సమయంలో భక్తులు శనిదేవుని ఆరాధిస్తే కష్టాలు తగ్గుతాయని విశ్వాసం. శనీశ్వర జయంతి రోజు భక్తులు భక్తులు ఉదయం స్నానం చేసి ఉపవాసం ఉంటారు. కొందరు సాయంత్రం వరకు నిరాహార దీక్ష పాటిస్తారు. శని విగ్రహానికి నువ్వుల నూనెతో అభిషేకం చేస్తారు. ఇది శని దోష నివారణకు ఉత్తమమని నమ్మకం. నల్ల నువ్వులు, నల్ల దుస్తులు, ఇనుము, చెప్పులు వంటి వస్తువులను పేదలకు దానం చేస్తారు. "ఓం శం శనైశ్చరాయ నమః" అనే మంత్రాన్ని జపిస్తారు. హనుమంతుని ఆరాధన వలన శని ప్రభావం తగ్గుతుందని హనుమాన్ చాలీసా పఠనం చేస్తారు. ఈ రోజు ప్రసిద్ధ శనీశ్వరాలయాలైన శని శింగణాపూర్ దేవస్థానం, తిరునల్లార్ శనేశ్వరన్ ఆలయం,మందపల్లి శనేశ్వర స్వామిఆలయాల ను దర్శిస్తారు. శనీశ్వర జయంతి మనుషులకు కర్మ సిద్ధాంతాన్ని గుర్తుచేస్తుంది. ప్రతి పని ఫలితం తప్పకుండా వస్తుందని, ధర్మం పాటిస్తే చివరికి విజయం సాధ్యమని ఈ పర్వదినం బోధిస్తుంది. శని కష్టాలను ఇచ్చినా, ఆ కష్టాల ద్వారా మనిషిని బలవంతుడిగా మార్చుతాడని భక్తుల విశ్వాసమని సామాజిక రచయిత ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

# రైతుల మొక్కజొన్న పంటను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్

**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):** రైతులు పండించిన మొక్కజొన్న పంటను ఎలాంటి షరతులు, తరుగు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు. హాజీపూర్ మండలంలోని గుడిపేట, సబ్బపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఎదురవు తున్న సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ, కొనుగోలు నిర్వాహకు లు ఎకరానికి 26 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటున్నారని, ఎలాంటి పరిమితులు లేకుండా కనీసం 40 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు అధిక దిగుబడి సాధించినప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కాంటా పూర్తైన తర్వాత పంట తరలింపునకు బ్యాగుకు రూ.2 చొప్పున వసూలు చేయడం అవినీతికి నిదర్శనమని విమర్శించారు. గతంలో ఇలాంటి వసూళ్లు ఎప్పుడూ లేవని, ఇప్పుడు రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు పరిమితులు విధించడం వల్ల దళారులు తక్కువ ధరలకు రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రైతులు కష్టపడి పండించిన



పంటను కొనుగోలు చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు గౌరవంగా జీవించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. వెంటనే రైతుల పంటను ఎలాంటి షరతులు, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొనుగోలు నిర్వాహకులతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని ఆరోపించిన ఆయన, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

### ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు

### 39 మందికి వైద్య పరీక్షలు మందుల పంపిణీ



**జైపూర్ మే 15 ప్రజాజ్యోతి** జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్ష లు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేం దుకు ఉన్నతాధికారుల సూచన మేరకు వైద్య శిబిరాలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ముందస్తు వైద్య సేవల ద్వారా వ్యాధులను నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరంలో వృద్ధులు, మహిళలు సహా మొత్తం 39 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేసినట్లు పేర్కొన్నారు.

# నేటి అర్ధరాత్రి నుంచి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

### సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ఎంసీపీఐయు పార్టీ జిల్లా కమిటీ డిమాండ్



**మంచిర్యాల, మే 15 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా నేటి అర్ధరాత్రి నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచడాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంసీపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శు క్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడారు. ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం వరుసగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోందని వారు విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ పథకం కారణంగా ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఇప్పుడు డీజిల్ ధరలు పెరగడంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. "రెక్కాడితే గానీ డొక్కా డని ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలపై మరింత భారం మోపుతోంది" అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్, శేఖర్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జెట్టి వారి పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 15 మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు సోదరుడు, హైటెక్ సిటీ నివాసి జెట్టి నాగమల్లేశ్వరరావు (జిమ్) -- లత దంపతుల కుమారుడు చైతన్య-కావ్యల రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సోదరుడు జెట్టి మురహరి రావు, ప్రజా జ్యోతి సీనియర్ విలేకరి రాళ్లబండి రాజన్న, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు, మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య దంపతులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పంటలకు అక్కరకు రాని ఆనకట్టతో అవస్థలు

**నాసిరకం నాణ్యత లోపంతో ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం తో వృధాగా ప్రాజెక్ట్ నీరు**

**రైతుకు ఉపయోగపడని ప్రాజెక్ట్ నీటితో రైతన్నల అవస్థలు**

**ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం కాకుండానే ప్రారంభోత్సవముతో ప్రజల అవస్థలు**

**కాలువల నిర్మాణం లేకుండానే ప్రాజెక్ట్ నీటి విడుదలతో వృధాగా కొమురం భీం ప్రాజెక్ట్ నీరు**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 15 ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి ప్రజల అభివృద్ధికి అండగా నిలవాలిసిన్న ప్రభుత్వ సొమ్ము అందుకు భిన్నంగా కొమురం భీం జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టిన కొమరం భీం ప్రాజెక్ట్ నాసిరకం నాణ్యత లోపంతో ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం లేకుండానే ప్రారంభించిన గత ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడ్డ వైనం నాడు పూర్తికాకుండానే ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం నేడు కాల్వల నిర్మాణం చేపట్టక పోగా ఉన్న కెనాల్ కాలువ నాసిరకం నాణ్యత లోపంతో నిర్మాణం వృధాగా ప్రాజెక్ట్ నీరు ఉపయోగము లేని నీటితో రైతన్నల అవస్థలు కొమురం భీం జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే ప్రాజెక్ట్ కెనాల్ ను పరిశీలించి వృధాగా నీరు కాకుండా ప్రాజెక్ట్ నీటిని రైతులకు ఉపయోగపడే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో 'ప్రజ్ఞ' వేసవి శిక్షణ తరగతులు

### పిల్లల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం



**మంచిర్యాల, 15, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల వికాస తరంగిణి జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజ్ఞ" వేసవి శిక్షణ తరగతులు వికాస తరంగిణి కార్యాలయము, జట్ భవనము, శ్రీమన్నారాయణ కాలనీ, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు వికాస తరంగిణి మంచిర్యాల జిల్లా బాధ్యులు హనుమంతరావు తెలిపారు. ఈ నెల 6 నుంచి 15 వరకు 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా వికాస తరంగిణి సంస్థ సహకరిస్తోందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల మానసిక, శారీరక, ఆధ్యాత్మిక వికాసానికి "ప్రజ్ఞ" కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని కొనసాగించే కార్యక్రమంగా "ప్రజ్ఞ" కొనసాగుతోందన్నారు. విద్యార్థులకు నైతిక విలువలు, మంచి అలవాట్లు, శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, సేవాభావం వంటి అంశాలను అందించడమే ఈ శిక్షణ లక్ష్యమని వివరించారు. సమాజంలో వేగంగా జరుగుతున్న మార్పులు, వాటి ప్రభావంతో పిల్లలపై పడుతున్న ఒత్తిడులు, మానసిక సమస్యలను ఎదుర్కొనే శక్తిని పెంపొందించే విధంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించి నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, జీవితంలోని వివిధ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కల్పించడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. విలువలతో కూడిన భావితరాలను నిర్మించడం, సమాజం కోసం బాధ్యత గల వ్యక్తులను తీర్చిదిద్దడమే "ప్రజ్ఞ" కార్యక్రమం ముఖ్య లక్ష్యమని అన్నారు. ప్రతి రోజు కుల, మతాలకు అతీతంగా 40 మంది బాలబాలికలకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, శాస్త్రీయమైన విధానాలతో పాటు నైతిక విలువలు, మంచి ప్రవర్తన, ఆధ్యాత్మిక భావన, క్రమశిక్షణ వంటి అంశాలను పిల్లలకు బోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి జోస్న చంద్రదత్ సమన్వయకర్తగా, శ్రీమతి సునీత, శ్రీమతి ఉమ నిర్వాహకులుగా వ్యవహరించినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి స్వచ్ఛందంగా విచ్చేసిన ప్రముఖ ప్రవచనకర్త, ఆధ్యాత్మిక వేత్త శ్రీమతి విజయలక్ష్మి సంపత్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ప్రతి రోజు పిల్లలకు సనాతన ధర్మం, దశావతారాలు, ప్రాతఃస్మరణీయం, పఠించవలసిన శ్లోకాలు, తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యతలపై అవగాహన కల్పించినట్లు వివరించారు .అలాగే సమన్వయకర్త శ్రీమతి జోస్న చంద్రదత్ భగవద్గీత విశిష్టతను వివరించగా, యోగాపై శ్రీమతి చైతన్య సుధ, రామాయణంపై అంజలి బోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతంగా నిర్వహణకు సహకరించిన శ్రీమతి ఉమ, ప్రేమలత, మంజుల, లీల శ్రీనివాస్, రుద్రమదేవి, హరనాథ్, పూర్ణలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే డి. రాజేశ్‌రావు, నరసింగరావు అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తమ బాధ్యతగా భావించి పిల్లలను శిక్షణ తరగతులకు పంపించిన తల్లిదండ్రులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు కులమతాలకు అతీతం గా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేద పాఠశాలలు, గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తూ, గిరిజనులకు కూడా వేద మంత్రాలను బోధిస్తూ ముందుకు సాగుతున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందిస్తూ, ఆత్మవిశ్వాసంతో కూడిన భావితరాలను తీర్చిదిద్దే దిశగా "ప్రజ్ఞ" వేసవి శిక్షణ తరగతులు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు.

## సింగరేణిలో ఎక్కడా లేని విధంగా కొత్త నిబంధనలు నిరంకుశంగా అమలు చేస్తున్నారు

కెంగర్ల మల్లయ్య, తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య కన్వీనర్



**మంచిర్యాల, మే 15 (ప్రజా జ్యోతి):** సింగరేణిలో ఎక్కడా లేని విధంగా కొత్త నిబంధనలు ఆర్.జీ. 2 ఓసీపీ. 3లో మాత్రమే నిరంకుశంగా అమలు చేస్తున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య (టీబీజీకేఎస్) కన్వీనర్ కెంగర్ల మల్లయ్య ఆరోపించారు. టీబీజీకేఎస్ "బాయిబాట" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్.జీ. 2 ఓసీపీ. 3లో పర్యటించి కార్మికులతో సమావేశమయ్యారు. ఆర్జీ--2 టీబీజీకేఎస్ నాయకులు బోడ ఐలయ్య, తాండ్ర సత్యనారాయణ, రామగిరి విజయ భాస్కర్, జంబర్తి మహేందర్, అల్లాడి శ్రీనివాస్, మారుముల్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా వచ్చిన మల్లయ్యకు కార్మికులు పార్టీలు, యూనియన్లకు అతీతంగా ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ అత్యవసర కారణాలతో ఒక్కరోజు విధులకు హాజరుకాకపోయినా కార్మికులకు లెటర్లు ఇస్తున్నారని విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా యూనిఫాం, మైనింగ్ షూస్ తదితర భద్రతా సామగ్రిని ఒకేసారి అందజేస్తుండగా, ఓసీపీ--3లో మాత్రం విడతల వారీగా పంపిణీ చేస్తూ ఇచ్చిన తేదీనే ప్రామాణికంగా తీసుకుంటున్నారని తెలిపారు. దీంతో పలువురు కార్మికులు ఏడాది దాటినా సేఫ్టీ వస్తువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సింగరేణి భవిష్యత్ ప్రమాదంలో ఉందని, కార్మికులంతా యూనియన్లకు అతీతంగా ఐక్యంగా పోరాడితేనే సంస్థను కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్‌కు చెందిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య (టీబీజీకేఎస్) నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల వాహన దారులకు కోల్‌బెల్ట్ కార్మికులకు భారీ షాక్......!!!

**ఒక్కసారిగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు 3 కు పైగా పెంపుతో వాహనదారుల బెంబేలు**

**బంకుల వద్ద కనిపించని రద్దీ.. ఆందోళనలో పెట్రోల్ బంక్ యజమానులు**



**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా, కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలకు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు భారీ షాక్‌గా మారింది. శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలతో వాహనదారులు, కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలపై ఇంధన ధరల పెంపు మరింత భారం మోపిందని పలువురు వాపోతున్నారు. మంచిర్యాలలో పెట్రోల్ లీటర్ ధర నిన్నటి వరకు 108.50 ఉండగా, శుక్రవారం నుంచి 111.89కు చేరింది. అంటే ఒక్క లీటర్‌పై రూ.3.39 పెరిగింది. అదే విధంగా డీజిల్ ధర లీటర్‌కు 96.08 నుంచి 99.92కు పెరిగి రూ.3.84 అదనపు భారం పడింది. ఒక్కసారిగా ఇంత భారీగా ధరలు పెరగడం ప్రజలను అవాక్కయ్యేలా చేసింది.

**బంకుల వద్ద కనిపించని రద్దీ..................**

సాధారణంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో మంచిర్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులు వాహనదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే శుక్రవారం మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపించింది. పెరిగిన ధరల ప్రభావంతో చాలా మంది వాహనదారులు బంకుల వైపు రావడానికి వెనుకంజ వేయడం గమనార్హం. పెట్రోల్ బంకుల వద్ద సాధారణంగా కనిపించే రద్దీ లేకపోవడంతో బంక్ యజమానులు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ధరలు పెరగడంతో ప్రజలు అవసరం ఉన్నప్పుడే వాహనాలను వినియోగించాలని భావిస్తున్నారని, దీనివల్ల అమ్మకాలు తగ్గే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వాహనదారులు "అత్యవసరం అయితేనే వాహనం బయటకు తీస్తాం" అంటూ బంకుల వద్ద చర్చించుకోవడం కనిపించింది.

**మంచిర్యాల, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం...................**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సింగరేణి బొగ్గుగనులు, పరిశ్రమలు, వ్యాపార వాణిజ్య సంస్థలు పెద్ద ఎత్తున ఉన్నాయి. మంచిర్యాల పజలతో పాటు కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు ప్రతిరోజూ స్కూటీలు, మోపెడ్‌లు, బైక్‌లు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాలపై విధులకు వెళ్తుంటారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు డ్యూటీలకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలపైనే అధికంగా ఆధారపడుతున్నారు. ఇప్పుడు పెరిగిన ధరలతో నెలవారీ ఖర్చులు భారీగా పెరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "జీతాలు పెరగకపోయినా ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పుడు పెట్రోల్ ధరలు కూడా ఇలా పెరగడంతో ఇంటి బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటుంది" అని పలువురు కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు.

**నిత్యావసరాల ధరలకు కూడా రెక్కలు.................**

డీజిల్ ధరల పెంపు ప్రభావం రవాణా రంగంపై పడనుండటంతో కూరగాయలు, నిత్యావసర సరుకులు, నిర్మాణ సామగ్రి, ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. "ఇంధన ధరలు పెరిగితే మార్కెట్‌లో ప్రతి వస్తువు ధర పెరుగుతుంది. వస్తువులకు రెక్కలు వస్తే, కొనేవారి రెక్కలు విరిగిపోతాయి" అంటూ సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆటో డ్రైవర్లు, క్యాబ్ నిర్వాహకులు, చిన్న రవాణా వ్యాపారులు కూడా ఈ పెంపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన విడిభాగాల ధరలు, బ్యాంకు ఈఎంఐలు, ఇన్సూరెన్స్ భారంతో ఇబ్బందులు పడుతుండగా తాజా పెంపు మరింత కష్టాల్లోకి నెట్టిందని పేర్కొన్నారు.

**రాజకీయంగా వేడెక్కిన ఇంధన ధరల అంశం............**

ఇటీవల వెలువడిన వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతుందని కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు ముందుగానే ఆరోపించాయి. ఇప్పుడు ధరల పెంపుతో తమ ఆరోపణలు నిజమయ్యాయని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ తదితర పార్టీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపుతోందని, పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలమైందని కార్మిక సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పెంచిన పెట్రోల్ ,డిజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చెస్తున్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో పనిచేసే కార్మికుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే బీజేపీ నాయకులు మాత్రం ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి చమురు ధరలు, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా దేశ ఆర్థిక స్థిరత్వం, రూపాయి విలువ పతనం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఇటీవల వివరించిన విషయం తెలిసిందే.

**"ఇంకా పెరిగితే బతకడం కష్టమే"..............**

ఇంధన ధరలు ఇలాగే పెరుగుతూ పోతే సామాన్యుడు వాహనం బయటకు తీయడానికే భయపడే పరిస్థితి వస్తుందని ప్రజలు అంటున్నారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని, లేదంటే అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పదోతరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు

**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** పదోతరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి నిరుత్సాహపడకుండా రాష్ట్ర ప్రభుత్వం వారికి తీపిక బురు అందించింది. 2015 వ సంవత్సరం నుండి పదవ తర గతి (ఎస్ ఎస్ సి) పరీక్షల్లో ఉ త్తీర్ణులు కాలేక పోయిన,విద్యా ర్థులకు ప్రభుత్వం తీపిక బురు అందించింది. చదువు మ ధ్యలో ఆగిపోయిన వారికి తిరి గి ఉత్తీర్ణత సాధించి, పై చదు వులకు వెళ్లే అవకాశం కల్పించడమనే లక్ష్యంతో వీరంద రూ జూన్-2026లో నిర్వహించే సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందు కు ప్రత్యేక అనుమతి మంజూరు చేసింది.

## కరాటే విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు

**రక్షణపై అవగాహనతోనే అసలైన ధైర్యం**

**షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి**



**మంచిర్యాల, మే 15 (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం కరాటే విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.ఈ.ఐ.ఆర్ క్లబ్ వద్ద ఉన్న వి-కరాటే ఫిట్‌నెస్ అకాడమీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి పాల్గొని విద్యార్థులకు షీ టీమ్ సేవలు, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఆత్మరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలీసులు అంటే భయపడాల్సిన అవసరం లేదని, మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో ఎవరైనా తప్పుగా ప్రవర్తించినప్పుడు ఎలా స్పందించాలి, వెంటనే తల్లిదండ్రులు, కోచ్ లేదా పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలో వివరించారు. ఆపద సమయంలో డయల్-100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లను ఎలా వినియోగించాలో ప్రాక్టికల్‌గా తెలియజేశారు. కరాటే కేవలం పతకాలు గెలుచుకోవడానికే కాకుండా, ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు ఉపయోగపడే విద్య అని పేర్కొన్నారు. అపరిచితులు బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే కరాటే మెళకువలను ఉపయోగించి ఎలా తప్పించు కోవాలో తెలిసి ఉండాలని సూచించారు. కరాటే శిక్షణ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తుందని, అవసరమైన సమయంలో షీ టీమ్ వంటి విభాగాల సహాయం తీసుకోవడం కూడా ఒక రక్షణ నైపుణ్యమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి, కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేష్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు లేగదూడ మృతి.. స్థానికుల్లో విషాదం



**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ కొత్తరోడ్డులో విషాద ఘటన చోటుచేసుకుంది. తీవ్ర ఎండల దాటికి తట్టుకోలేక ఓ లేగదూడ శుక్రవారం వడదెబ్బకు గురై మృతి చెందింది. కొత్తరోడ్డులోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం సమీపంలో ఈ ఘటన జరిగింది.ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పశువులకు తాగునీటి కొరత కారణంగా మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రతను తట్టుకోలేక అమాయక లేగదూడ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఘటనను చూసిన స్థానికులు చలించిపోయారు.సమాచారం అందుకున్న సిబ్బంది అక్కడికి చేరుకుని మృతదేహాన్ని తొలగించి పూడ్చిపెట్టారు. వేసవి కాలంలో పశువుల కోసం ప్రతి వీధిలో తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, మూగజీవాల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని స్థానికులు అధికారులను కోరారు.

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు

**జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు, ప్రత్యేక తనిఖీలు**

**గోరక్షక్ సభ్యులతో సమన్వయ సమావేశంలో డీసీపీ ఏ. భాస్కర్**




**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిష నరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శు క్రవారం మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో గోరక్షక్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల ప్రకారం ఆవులు, దూడలను వధించడం నిషేధించబడిందని పేర్కొన్నారు. పశువులు లేదా ఇతర మూగజీవాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో వాటికి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రుయెల్టీ టు యానిమల్స్ యాక్ట్, కౌస్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గోరక్షక్ పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. మతపరమైన భావోద్వే గాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా వాటిని పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597, డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. పశువుల రవాణాకు సంబంధించి వెటర్నరీ డాక్టర్ ఆమోదించిన ధ్రువపత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లావ్యాప్తంగా ఏడు శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రధాన రహదారులతో పాటు పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాల నుంచి వచ్చే మార్గాల్లో సుమారు 15 ఆకస్మిక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నా మని తెలిపారు .చట్టం ప్రకారం పశువుల అక్రమ రవాణాను అరికట్టడం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలు, గోరక్షక్ సభ్యులందరి బాధ్యత కూడా అని పేర్కొన్నారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు. వాహనాల్లో తరలిస్తున్న పశువుల వివరాలు, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ వివరాలు, ఫోటోలు తీసి ప్రత్యేక గ్రూపుల్లో అప్‌లోడ్ చేస్తున్నామని, ఈ మొత్తం ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంచిర్యాల జిల్లా పారిశ్రామిక ప్రాంతం కావడం తో వివిధ ప్రాంతాల ప్రజలు కలిసి జీవిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ, సామరస్య వాతావరణం కొనసాగించడంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియా మిత్రుల సహకారం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, మంచిర్యాల రూరల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, లక్షెట్టిపేట్ సీఐ రమణమూర్తి, శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్‌తో పాటు మంచిర్యాల జోన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు యంత్రాంగాం సిద్ధంగా వుండాలి

**కలెక్టర్ కె హరిత**



**కొమురం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 15 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వచ్చే వర్ష కాలంలో వరదలు విపత్తుల వల్లా ఆస్తులు ప్రాణ నష్టము జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు కొమరం భీమ్ జిల్లా సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయా విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు న్యూ డిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్పరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య తో కలిసి కలెక్టర్ హాజరైయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమతంగా వుండాలన్నారు భారి అతి భారి వర్షాలు కురిసే సమయంలో వరదలు వచ్చి జన వనంం స్తంభించి పోతుందని ఆ సమయంలో ప్రజలను రక్షించి వారికి పునర వాసశీ ఏర్పాటు చేపట్టాలన్నారు జిల్లాలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు వరదలు వచ్చే సమయంలో ప్రజను అప్రమత్తం చేయాలన్నారు జిల్లాలో విపత్తులు సంభవించి నప్పుడు ప్రజలను రక్షించడానికి రేస్కు బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించి వారికి ఆహారం త్రాగునీరు వైద్య చికిత్సలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అగ్నిమాపక, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు

# శ్రీరాంపూర్ ఏరియాలో మల్టీడిపార్ట్మెంట్ సమావేశాలకు సన్నాహక సమీక్ష

**మే 18 నుంచి 23 వరకు గనులు, కార్యాలయాల్లో సమావేశాలు**



**మంచిర్యాల, మే 15 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించనున్న మల్టీడిపార్ట్మెంట్ సమావేశాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధ్య క్షత వహించారు. ఏరియా పరిధిలోని అన్ని విభాగాల అధిపతులు, గుర్తింపు సంఘం ప్రతినిధులతో కలిసి సమావేశాల నిర్వహణపై చర్చించారు. సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, ఆర్థిక పరిస్థితులు, నాణ్యత, సంక్షేమం, రక్షణ తదితర అంశాలపై ఉద్యోగులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి ఏడాది నిర్వహించే మల్టీడిపా ర్ట్మెంట్ సమావేశాలు ఈ నెల 18 నుంచి 23 వరకు శ్రీరాంపూర్ ఏరియాలో జరగనున్నాయి. రెండు బృందాలు భూగర్భ గనులు, ఉప రితల గనులు, కార్యాలయాల్లో ఈ సమావేశాలను నిర్వహించను న్నాయి. షెడ్యూల్ ప్రకారం మే 18న ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు టీమ్-1 ఆర్కే-7 గనిలో సమావేశం నిర్వహించ నుండగా, అదే రోజు టీమ్-2 జీఎం కార్యాలయం, ఎస్‌డబీసీ, మెడికల్ విభాగాల్లో సమావేశం నిర్వహించనుంది. మే 19న టీమ్-1 ఎస్ఆర్పీ-3 గనిలో, టీమ్-2 ఎస్ఆర్పీ-1 గనిలో సమావేశాలు జరుగుతాయి. మే 20న టీమ్-1 ఆర్కే-5 గనిలో, టీమ్-2 ఆర్కే న్యూటెక్ గనిలో సమా వేశాలు నిర్వహించనున్నారు. మే 21న టీమ్-1 ఎస్ఆర్పీ ఓసీపీలో, టీమ్-2 ఎస్ఆర్పీ సీహెచ్‌పీలో సమావేశాలు జరుగుతాయి. మే 22న టీమ్-1 ఐకే-1ఏ మరియు ఐకే ఓసీపీలో సమావేశాలు నిర్వహిం చనుండగా, టీమ్-2 ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్లలో సమావేశాలు నిర్వహించనుంది. చివరిగా మే 23న మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఏరియా సివిల్ విభాగంలో టీమ్-1 మల్టీడిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించనుంది. ప్రతి ఏడాది యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఈ సమావేశాలను పకడ్బందీగా నిర్వహించేలా అధికారు లు, యూనియన్ ప్రతినిధులతో సమీక్ష చేపట్టినట్లు జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు, నాణ్యత, రక్షణ ప్రమాణాలు, సంక్షేమ కార్యక్రమాలు, సంస్థ ఆర్థిక పరిస్థితులు, ఎదుర్కొంటున్న సవాళ్లపై ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.అంతకు ముందు మల్టీడిపార్ట్మెంట్ సమావేశాల వివరాలను మీడియా ప్రతిని ధులకు జీఎం మునిగంటి శ్రీనివాస్ వివరించారు. సంస్థ వాస్తవ స్థితిగతులను ఉద్యోగులకు తెలియజేసి, సంస్థ అభివృద్ధికి తోడ్పడేలా వారిలో స్ఫూర్తి నింపడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశమని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, ఏరియా ఇంజనీర్ రమణరావు, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) అనిల్‌కుమార్, భూగర్భ గనుల ఏజెంట్లు, ఉపరితల గనుల ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా ఎండీ సోను



**జైపూర్ మే 15 ప్రజాజ్యోతి** జైపూర్ మండల ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా శివ్వారం గ్రామానికి చెందిన యువ నాయ కుడు ఎండీ సోను నియమితులయ్యారు.శుక్రవారం జైపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల విశ్వంబర్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చల్ల విశ్వంబర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారంలో ఎండీ సోను కీలక పాత్ర పోషిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండీ సోను మాట్లాడుతూ తనపై నమ్మ కం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ఎన్ ఎస్ యు ఐ ను మరింత బలోపేతం చేస్తాన న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, సుంకరి శ్రీను, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ పెన్షన్ కోసం ఎంతకాలం నిరీక్షణ?



**వితంతువు రాజమ్మకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్**

**మంచిర్యాల, 15,మే (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని ఆర్కే-1ఏ గనిలో పనిచేసి 2006లో గోల్డెన్ హ్యాండ్‌షేక్ పథకం ద్వారా పదవీ విరమణ పొందిన తౌటం రాయమల్లు 2025 జూన్ 3న అకాల మరణం చెందారు. ఆయన భార్య తౌటం రాజమ్మకు రావలసిన కుటుంబ పెన్షన్ కోసం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఏటిబి సెల్‌లో దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు ఏటిబి సెల్ అధికారులు 2026 జనవరి 29న రిఫరెన్స్ నెంబర్ ఎంఎంఆర్/ఏటిబి/డబ్ల్యూపి/04బి/26/40 ద్వారా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కమిషనర్‌కు కుటుంబ పెన్షన్ మంజూరు చేయాలని లేఖ రాశారు. అయితే ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాకపోవడంతో రాజమ్మ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.సాంకేతికంగా అభివృద్ధి చెందిన సీఎంపీఎఫ్ అధికారులు ప్రతి నెల "ప్రయాస్", "జీరో పెండెన్సీ", "సి-కేర్" వంటి కార్యక్రమాల పేరుతో సింగరేణి వివిధ డివిజన్లలో పర్యటిస్తూ పెన్షన్లు త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో వితంతువులు నెలల తరబడి కుటుంబ పెన్షన్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని విమర్శించారు.ఇలాంటి జాప్యాలను వెంటనే నివారించి బాధిత కుటుంబా లను ఆదుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న డిమాండ్ చేశారు.

## గొంతులో ఇరుక్కున్న చికెన్ బోన్ తొలగింపు



**మంచిర్యాల రూరల్ మే15(ప్రజాజ్యోతి )** జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన45ఏళ్ల మహిళ భోజనం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చికెన్ బోన్ గొంతులో ఇరుక్కుపోయింది.దీంతో ఆమెకు తీవ్ర అసౌకర్యం కలగడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.వెంటనే ఆమె ను మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కు తరలించారు.అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డా.నవీన్ ఆడెపు గొంతులో చికెన్ బోన్ ఇరుక్కున్నట్లు గుర్తించారు.అనంతరం ఎండోస్కోపీ సాయంతో ఎలాంటి శస్త్రచికిత్స అవసరం లేకుండా బోన్‌ను సురక్షితంగా తొలగించారు.చికిత్స అనంతరం మహిళ ఆరోగ్యం మెరుగుపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు.ఈఘటనపై వైద్యులు మాట్లాడుతూ చికెన్ లేదా చేపలు తినేటప్పుడు జాగ్రత్తగా నమిలి తినాలని సూచించారు.గొంతులో ఏదైనా ఇరుక్కున్నట్లయితే ఇంటి చిట్కాలపై ఆధారపడకుండా వెంటనే నిపుణుల వైద్య సేవలు పొందాలని తెలిపారు.సకాలంలో స్పందించి విజయవంతంగా చికిత్స అందించిన వైద్య బృందాన్ని స్థానికులు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య

**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):**నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించిన నేపథ్యంలో నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. పనుల వేగవంతానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఆలస్యానికి గల



కారణాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులను పిలిపించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.డివిజన్‌లో పర్యటించిన అదనపు కలెక్టర్ స్థానిక ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకుని, అధికారుల సమన్వయంతో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):**దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమగ్ర శిక్ష, అలింకో సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల 152 మంది పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడంలో అలింకో సంస్థ చేసిన సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకో



వాలని సూచించారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు వారి అభివృద్ధి కి సహకరించాలని, పిల్లలను అందుబాటులో ఉన్న భవిత కేంద్రాలకు పంపించాలని కోరారు. ప్రతి శనివారం హోమ్ బేస్డ్ లర్నింగ్, వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ శిబిరాలు నిర్వహిస్తున్నా మని, ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కృష్ణమూర్తి, భరత్ కుమార్, జె. సత్తయ్య, దండేపల్లి, జైపూర్ మండల విద్యాధికారులు రాజు, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనహృదయనేత ఓదన్నే అన్నే కావాలి ఓదన్నే రావాలి



**మంచిర్యాలప్రతినిధి మే15(ప్రజాజ్యోతి)** చెన్నూరు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన నల్లల ఓదెలు రాజకీయాలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచిన నాయకుడు చెన్నూరు నియోజకవర్గ ప్రజల్లో ఆప్యాయత, అభిమానం,నమ్మకం అనే మూడు పదాలకు ప్రతిరూపంగా నిలిచిన వ్యక్తి నల్లల ఓదెలు అని ప్రజలు పేర్కొంటున్నారు.2009 ముందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలు పెరుగని పోరాటం చేసిన నల్లాల ఓదెలకు 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారు తెలంగాణ ఆశయ సాధన కోసం పలుమార్లు రాజీనామా చేసినప్పటికీ నాలుగు పర్యాయలుగా నల్లాల ఓదన్నను చెన్నూరు ప్రజలు ఘన విజయంతో గెలిపించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వర్గ ప్రజలతో మమేకమై, బడుగు బలహీన వర్గాల నుంచి ధనిక ప్రజల వరకు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమైన నాయకుడిగా ఓదెలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెన్నూరు ప్రజలు చెబుతున్నారు."అన్న అంటే నేను ఉన్నా" అనే భరోసాతో ప్రజల సమస్యలపై స్పందిస్తూ, రాత్రింబవళ్లు ప్రజల మధ్యే ఉంటూ కష్టసుఖాల్లో అండగా నిలిచిన ఓదన్న మళ్లీ ప్రజలకు అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా కుటుంబ సభ్యుడిలా ప్రజలతో కలిసిపోయి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే స్వభావం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని వర్గ ప్రజలు చెబుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి సహాయం చేయడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించడం,యువతకు ప్రోత్సాహం ఇవ్వడం,వృద్ధులకు భరోసా కల్పించడం వంటి అనేక సేవా కార్యక్రమాలతో ఓదన్న ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారని స్థానికులు పేర్కొంటున్నారు. చెన్నూరు ప్రజల కడుపు నింపే ఆలోచనతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించిన నాయకుడు ఓదెలు మాత్రమేనని, అందుకే "మళ్లీ మాకు ఓదన్నే కావాలి" అంటూ ప్రజలు మరోమారు కోరుకుంటున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.ప్రజల మధ్యే తిరుగుతూ ప్రజల అభిమానం సంపాదించిన నల్లల ఓదెలుపై చెన్నూరు ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలు ప్రస్తుతం నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలనలో సంయుక్త బృందం



జైపూర్ మే 15 ప్రజాజ్యోతి జైపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించేలా పోలీసు, వ్యవసాయ, ఐకేపీ శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాయి. శుక్రవారం సీఐ నవీన్ కుమార్, ఎస్సై భూమేష్, వ్యవసాయ అధికారిణి సాయి లీల, ఐకేపీ ఏపీఎం సంతోష్ కలిసి మండలంలోని కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. లారీల కొరతతో పాటు హమాలీల సమస్య కారణంగా ధాన్యం రవాణాలో ఆలస్యం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లారీ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి రోజువారీ లారీల సంఖ్యను పెంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని, రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులు ఆదేశించారు.

# పింఛను లబ్ధిదారుల జీవన ప్రామాణీకరణ ఖచ్చితత్వంతో చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 15, మే (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకం కింద సామాజిక భద్రతా పింఛన్లు, ఆర్థిక సహాయం పొందుతున్న లబ్ధిదారుల జీవన ప్రామాణీ కరణను ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య లతో కలిసి బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల పురపాలక సంఘాల సిబ్బందికి చేయూత పథకం లబ్ధిదారుల జీవన ప్రామాణీ కరణపై శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల పురపాలక సంఘాల పరిధిలో మొత్తం 27,854 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. వారి జీవన ప్రామాణీకరణ ప్రక్రియను వచ్చే 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పింఛన్ దారులు ఈ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనేలా విస్తృత అవగాహన కల్పించాల ని సూచించారు. జీవన ప్రామాణీకరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొంటూ అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అన్నాజీ, ఏపీఎం రాజ్‌కుమార్, పురపాలక సంఘాల కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పేరులో తప్పులు: ఆసిఫాబాద్ మున్సిపల్ నిర్లక్ష్యంపై ఆగ్రహం

**ఏనుమూల', 'అనుముల' అని వేర్వేరుగా శిలాఫలకాలపై ముద్రణ**



**ఆసిఫాబాద్ మే 15 ప్రజా జ్యోతి** కుమురంభీం ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాల ఆవిష్కరణలో అధికారుల నిర్లక్ష్యం బట్టబయలైంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి పేరును ఒక్కో శిలాఫలకంపై ఒక్కో విధంగా ముద్రించడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఒకే ప్రాంతంలో పక్కపక్కనే ఏర్పాటు చేసిన శిలాఫలకాల్లో ఒకదానిపై 'ఏనుమూల' అని, మరొకదానిపై 'అనుముల' అని రాయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం, ఉన్నతాధికారులు వీటిని తనిఖీ చేయకుండానే ఆమోదించారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి గౌరవాన్ని అధికారులే తగ్గించేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాధనం వృథా:** శిలాఫలకాల తయారీకి వేల రూపాయల ప్రజా ధనం ఖర్చు చేస్తున్నారు. అధికారుల అనాలోచిత తీరుతో తప్పులు దొర్లడంతో మళ్లీ కొత్తవి తయారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడుతోందని ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ బడ్జెట్ వినియోగంపై ఇప్పటికే విమర్శలు ఉండగా, ఈ ఘటన బాధ్యతారాహిత్యాన్ని మరింత బయటపెట్టిందని పలువురు పేర్కొంటున్నారు.

**ప్రజల డిమాండ్:** ముఖ్యమంత్రి పేరులో తప్పులు దొర్లడం అక్షర దోషం కాదని, ప్రోటోకాల్ ఉల్లంఘన అని స్పష్టం చేస్తున్నారు. ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైన మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తప్పుగా ఉన్న శిలాఫలకాలను తొలగించి, అధికారుల సొంత ఖర్చులతోనే సరైనవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## గ్రంధాలయాలు విజ్ఞాన భాశీడగారాలు

**జిల్లా కలెక్టర్ కె హరిత**



**కొమురం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 15 ప్రజా జ్యోతి** గ్రంధాలయాలు విజ్ఞాన భాశీడ గారాలు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగా ఉపాది మార్గాలె కాకుండా జ్ఞానవికాసంతో మధురానుభూతి ఆనందం పొందాడానికి ఉపయోగపడుతుందని యువత పుస్తకాలు చదవడం తప్పని సరిగా అలవర్చుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ దినోత్సవ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కామడే అనిల్. ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నా సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంధాల యాలు విజ్ఞాన భాశీడగారా వేదిక అన్నారు గ్రంధాలయాలకు నేటి యువత తప్పనిసరిగా రావాలన్నారు గ్రంధాలయాలలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబందించిన పుస్తకాలు గొప్ప వారి చరిత్రకు సంబందించిన పుస్తాకాలు గ్రంధాలయాలలో అందు బాటులో వుంటాయన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమ య్యే అభ్యర్థులకు గ్రంధాలయాలు చక్కని వేదిక గ్రంధాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు గ్రంధాలయములో సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన వారిని శాలువాలతో కవులను సన్మానం చేశారు ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు జిల్లా గ్రంధాలయ శాఖ అధికారులు పాఠకులు కవులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**



**మంచిర్యాల, మే 15:** ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సీఐటీ యు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. మంచిర్యాల లోని సీఐటీయు కార్యాలయం వద్ద "ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సు" పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వ రంగ సంస్థల పరిరక్షణ లక్ష్యంగా మే 17న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ ఎలమారం కరీం హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు మౌలాలి, నాయకులు శ్రీధర్, సుధాకర్ రెడ్డి, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన గోదాములకు తరలించాలి.

కలెక్టర్ కుమార్ దీపక్



**జన్నారం,మే15(ప్రజాజ్యోతి)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జన్నారం మండలంలో పర్యటించిన కలెక్టర్, మొర్రిగూడ, జన్నారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం గోదాములను మండల తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ధాన్యం నిల్వ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి గోదాము నిర్వాహకులు,అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జన్నారం మండలం పొనకల్ గ్రామంలోని సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి, ప్రస్తుతం వేసవి సెలవులు ఉన్నందున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల భద్రతకు ప్రహరీ అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్కయ్య, ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యులు మోసిన్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## వామన్ దాదా ఖర్డాక్ సేవలు చిరస్మరణీయం

జేత్వాన్ బుద్ధ విహార్‌లో 24వ వర్ధంతి సభ



**ఆసిఫాబాద్ మే 15 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి: మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం జాతీయ స్థాయి సాహిత్యవేత్త, ప్రముఖ మరాఠీ కవి, గేయ రచయిత, విప్లవాత్మక కళాకారుడు వామన్ దాదా ఖర్డాక్ 24వ వర్ధంతి సభను భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని సంగీతం, కవితల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన సమాజాన్ని చైతన్యపరిచేందుకు వామన్ దాదా జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. 1922 ఆగస్టు 15న నాసిక్‌లో జన్మించిన ఆయన 2004 మే 15న తుదిశ్వాస విడిచారని తెలిపారు. తుది శ్వాస వరకు తన పాటలు, గేయాలు, నాటికల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపేందుకే కృషి చేశారని అన్నారు. ఆయన రచనలు నేటికీ దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయని వివరించారు. కార్యక్రమంలోఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్పీఐ పార్టీ మాజీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, మాలీ సంఘం నాయకులు హన్మంతు, ఒమాజి, సురేష్, అంబేద్కర్ సంఘం నాయకులు ఉప్రే సురేందర్, ఉప్రే బలవంతరావు, రవి తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్ గా నిలిచిన అవంతిక ను అభినందించి ఘనంగా సన్మానించి తత్కారించి న కోసిని గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లాబాయి

మాలి సంక్షేమ సంఘం మండల జనరల్ సెక్రెటరీ వాసాకే హనుమంతు:





**మే 15 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలోని కోసిని గ్రామానికి చెందిన వాడే నాగేష్ -- వాడే గాయత్రి దంపతుల పుత్రిక వాడే అవంతిక కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ గర్ల్స్ స్కూల్ లో 10వ తరగతి పరీక్షల్లో మండల టాపర్ గా నిలవడంతో వాడే అవంతికను కోసిని గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లాబాయి, మాలి సంక్షేమ సంఘం మండల జనరల్ సెక్రెటరీ వాసాకి హనుమంతు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం అవంతికను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసాకి పుల్లాబాయి, మాలి సంక్షేమ సంఘం మండల జనరల్ సెక్రెటరీ వాసకే హనుమంతు మాట్లాడుతూ.. అవంతిక పదో తరగతి ఫలితాల్లో ఇ స్కూల్ టాపర్గారావడం కాగజ్నగర్ మండలానికి గర్వకారణం అని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ సత్తా చాటి విజయం సాధించిన అవంతిక ఉన్నత చదువులు అభ్యాసించాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి అవంతికను శుభాకాంక్షలు తెలిపారు. అవంతిక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవి, రామయ్య, శ్రీనివాస్, రవీందర్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదులవాడలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**ఆసిఫాబాద్ మే 15 ప్రజా జ్యోతికుమ్రంభీం** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్, పంచాయతీ కార్యదర్శి జహుర్ పాల్గొని ప్రజలకు ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి సతీష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ బారిన పడకుండా ముందుజాగ్రత్తగా ఓఆర్ఎస్ ద్రావణం వినియోగించాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఓఆర్ఎస్ తాగాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ, కూలీలకు ప్యాకెట్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సురక్షిత తాగునీరు, పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## బీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాజుల ముశేభ్ గౌడ్



**మంచిర్యాల, 15,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు గాజుల ముశేభ్ గౌడ్ ను తెలంగాణ బీజేపీ అధిష్టానం బీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అధికారి కంగా శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా బీసీ వర్గాల ఐక్యతకు కృషి చేస్తున్న ముశేభ్ గౌడ్‌కు ఈ పదవి రావడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఆయన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి గాజుల ముశేభ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## పుస్తక పఠనంతోనే విజ్ఞాన శిఖరాలకు చేరవచ్చు

మొబైల్ వినియోగం తగ్గించి గ్రంథాలయాలకు రావాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** పుస్తక పఠనంతోనే విజ్ఞానశిఖరాలకు చేరవచ్చని, మొబైల్ వినియోగం తగ్గించి గ్రంథా లయాలకు రావాలని ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహి స్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్ర ణాళిక' విద్యా వారో త్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించి న 'లైబ్రరీ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, గ్రం థాలయాలను ఎక్కువగా సందర్శించే అలవాటు పెంపొందించు కోవాలని సూచించారు. గ్రంథాలయాలు జ్ఞానానికి హృదయ స్పందన వంటివని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇవి బలమైన పునాది వేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.“విద్యపే దవారి తలరాతను, రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందనే ని నాదాన్ని గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చు కోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న అపారమైన జ్ఞాన సంపదను వినియోగించుకుని సమాజంలో గొప్ప నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు, బుక్ టాక్స్ పఠన కార్యక్రమాలు విద్యా ర్థులను, సందర్శకులను విశే షంగా ఆకట్టుకున్నాయి. గ్రంథాలయాన్ని చురుగ్గా వినియోగిస్తూ నిరంతరం పఠనంలో పాల్గొంటున్న ఉత్తమ పాఠకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, వారికి పుస్తకాలను బహుకరించారు. జిల్లాలో పఠన సంస్కృతిని మరింత బలోపేతం చేయడానికి కమ్యూనిటీ రీడింగ్ డ్రైవ్, పుస్తక విరాళాల సేకరణ వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు చివరగా, “నేడు చదవండి రేపు నాయకులుగా ఎదగండి” అనే స్ఫూర్తిదాయక సందేశంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహా న్ని నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**ఈనెల 18న అగర్వాడ గ్రామంలో కార్యక్రమం**



**కేరమేరి మే 15 ప్రజా జ్యోతి** మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రామస్తులను ఆహ్వానిస్తూ అగర్వాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ వద్దురే సోనాజి రోహె శుక్రవారం ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. ఈనెల 18/5/2026న అగర్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణ మహోత్సవానికి పెద్ద ఎత్తున తరలిరావాలని గ్రామస్తులను కోరారు. వార్డు సభ్యులు చంద్రకళ హనుమంత్ రావు, గ్రామ పెద్దలతో కలిసి సర్పంచ్ ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ సోనాజి పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులను కోరారు. వారితో పాటు క్రీర్ది గ్రామస్తులు కూడా తరలిరావాలని ఆహ్వానించారు.పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రకళ హనుమంత్ రావు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందస్తు అప్రమత్తతతో విపత్కర సమయాల్లో నష్ట నివారణ

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 15 ,( ప్రజాజ్యోతి ).**ముందస్తు అప్రమత్తత ద్వారానే విపత్కర సమయాల్లో నష్టపోకుండా ఉండగలుగుతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.భవిష్యత్తులో వచ్చే విపత్తులను ఎదుర్కునేందుకు సన్నద్ధతపై నిర్వహించనున్న మార్క్ ఎక్సర్సైజ్ వివరాలను హైదరాబాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేహల్, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 18వ తేదీన, వై ఎస్ ఆర్ కాలనీలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అంతా భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఇటువంటి ముందస్తు సన్నద్ధత ద్వారా ప్రజల్లో విపత్కర పరిస్థితుల సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా కాపాడుకోగలుగుతామని తెలిపారు.ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, సిపిఓ జీవరత్నం, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త మృతి.. కెరమెరిలో విషాద ఛాయలు

**కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన నేతలు**



**కెరమెరి మే 15 ప్రజా జ్యోతి** స్థానిక కాంగ్రెస్ పార్టీలో విషాదం చోటుచేసుకుంది. ఈ నెల 13న పార్టీ కార్యకర్త అకాల మరణం చెందడంతో శ్రేణులు శోకసంద్రంలో మునిగాయి. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్త అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతుడి నివాసానికి చేరుకున్న నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న స్థాయి కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలని, వారి సేవలను పార్టీ ఎప్పటికీ మరిచిపోదని స్పష్టం చేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రతి కార్యక్రమంలోనూ విమృతుడు చురుకుగా పాల్గొనేవాడని గుర్తుచేసుకున్నారు. పార్టీ కార్యక్రమాల కోసం గ్రామాల వారీగా తిరిగి కార్యకర్తలను సమీకరించడంలో ఆయన ముందుండేవారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్యకర్త కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ ఆత్రం ఆనంద్ రావు, ఉప సర్పంచ్ మహర్లే రాందాస్, స్త్రీ శక్తి అభియాన్ జిల్లా ఇంచార్జ్ కోవా ఇందిరా, సుజాహిత్ ఖాన్, రాథోడ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ జగన్నాథ్ రావు, మడావి రాజు, గిడ్డప్ప, మహమ్మద్ రహీం, శంకర్, కోట్రంగే నాగు పటేల్, అదే దిలీప్ తదితరులు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**యువత సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా దినోత్సవ వేడుకలు**



**ఆసిఫాబాద్ మే 15 ప్రజా జ్యోతి** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, యువత తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకమన్నారు. పుస్తకాలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని, జ్ఞానాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో సైతం పుస్తక పఠనం ప్రాధాన్యం తగ్గలేదని, యువత సెల్‌ఫోన్లకు అతుక్కుపోకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయాలు మంచి వేదికలని, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, మ్యాగజైన్లు ఇక్కడ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

**ఉద్యోగ విజేతలకు సన్మానం:**

ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను, సాహిత్య రంగంలో కృషి చేస్తున్న స్థానిక కవులను కలెక్టర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. గ్రంథాలయాన్ని విజయవంతంగా వినియోగించుకొని లక్ష్యాన్ని సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

**పుస్తక ప్రదర్శన:**

దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ అంశాలకు సంబంధించిన వేలాది పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. కలెక్టర్ హరిత పుస్తక ప్రదర్శనను తిలకించి, గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గ్రంథాలయ అధికారి, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు

## వరదలు, అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ హరిత

**సమీకృత కలెక్టరేట్‌లో విపత్తు నిర్వహణ వీడియో కాన్ఫరెన్స్**



**ఆసిఫాబాద్: మే 15 ప్రజా జ్యోతి** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వచ్చే వర్షాకాలంలో వరదలు, అగ్నిప్రమాదాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె. హరిత సూచించారు. సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన విపత్తు నిర్వహణ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన పరికరాలు, బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలూ పనిచేయాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, వైద్య, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: అదనపు కలెక్టర్లు, డీఎస్పీ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు

# ఖానాపూర్ లో భర్తే కాలేయముడై భార్యను హత్యచేసిన సంఘటన

24 గంటల్లో హత్య కేసు చేదన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ హెచ్చరిక

హత్య చేసి,అత్యాచారం, దోపిడీగా చిత్రీకరించేందుకు యత్నించిన భర్త అరెస్ట్

మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




**ఖానాపూర్ మే 15( ప్రజాజ్యోతి )** భర్తె కాలేయముడై భార్యను హత్య చేసి హత్యాచారం జరిపి దోపిడి జరిగినట్లుగా చిత్రీకరించిన జగుస్తాసకర మైన సంఘటన ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసును నిర్మల్ పోలీసులు 24 గంటల్లో చేధించారు. శుక్రవారం నిర్మల్ డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహిళా అత్యపై ఆసక్తికరమైన సంఘటనలు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ పాల్గొన్నారు భర్త నిందితుడు పథకం ప్రకారం తన భార్య మొదటగా మృతురాలు నల్ల మౌనిక అదృశ్యమైనట్లు 9న మామడ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు అనంతరం 14 ఖానాపూర్ మండలం కొత్త తర్లపాడు అటవీ ప్రాంతంలో మృతదేహం లభ్యమవడంతో కేసు హత్య కేసుగా మారింది. దీంతో పోలీసులు నిషితంగా కేసును పలు రకాలుగా పరిశీలించి దర్యాప్తులో మృతురాలి భర్త నల్ల అరుణ్ తన భార్యను అదనపు కట్న వేధింపులు, కుటుంబ విభేదాలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో పథకం ప్రకారం అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసినట్లు వెలుగులోకి వచ్చింది.హత్య అనంతరం తనపై అనుమానం రాకుండా ఉండేందుకు గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసి, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు దోచుకెళ్లినట్లుగా నమ్మించే విధంగా ఘటనాస్థలాన్ని మార్పులు చేసినట్లు విచారణలో తేలింది. అనంతరం మృతురాలి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులను దాచిపెట్టి, మామడ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు మిస్సింగ్ ఫిర్యాదు ఇచ్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.ఈ కేసు ఛేదనలో సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు శాస్త్రీయ దర్యాప్తు కీలక పాత్ర పోషించాయి. పోలీసులు నిందితుడు నల్ల అరుణ్‌తో పాటు అతని తల్లిదండ్రులు నల్ల శ్రీనివాస్, నల్ల అదెల్లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు, మోటార్ సైకిల్, సెల్‌ఫోన్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఆస్తుల మొత్తం విలువ రూ.8 లక్షలు.ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, ఎస్సై రాహుల్,దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.నిందితులపై బి ఎన్ ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్లు, డౌరీ ప్రోహిబిషన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్సీల సంక్షేమం, హక్కుల రక్షణకు కట్టుబడి ఉన్నాం






దళితవాడల్లో మౌలిక వసతు ల కల్పనకు ప్రాధాన్యం

అట్రాసిటీ కేసుల్లో జాప్యం లేకుండా పరిహారం అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)**జిల్లాలో షెడ్యూల్డ్ కులాల (ఎ స్సీ) సంక్షేమానికి, వారి చట్ట పరమైన హక్కుల రక్షణకు యంత్రాంగం పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పాయల్ శంకర్ మాట్లాడు తూ, ఎస్సీ సామాజిక వర్గాల కోసం ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలు, చట్ట పరమైన రక్షణలు క్షేత్రస్థాయిలోని అర్హులైన నిరుపేదలకు నేరుగా చేరాలని ఆకాంక్షించారు. దళితవాడల్లో మౌలిక సదుపాయాల కల్పన పై అధికా రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ నిధుల వి నియోగంలో పూర్తి పారదర్శ కత పాటించాలని, బాధితుల కు సకాలంలో న్యాయంతో పా టు పరిహారం అందేలా చూడా ల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. జిల్లా క లెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎస్సీల రక్షణకు సంబంధించిన చట్టాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారా న్ని తక్షణమే విడుదల చేయాలని పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ కమిటీ తరచుగా సమావే శమై కేసుల పురోగతిని సమీక్షించాలని, ఎస్సీలపై ఎలాంటి వేధింపులు జరగకుండా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ స్థాయిలో పౌర హక్కుల దినోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచాలన్నారు.అర్హులైన ఎస్సీ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాధి పథకాల ద్వారా పూర్తి స్థాయిలో చేయూత నిస్తామని కలెక్టర్ వెల్లడించారు. వివిధ పథకాల కింద పెం డింగ్‌లో ఉన్న సబ్సిడీ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావే శంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ ఋత్విక్ సాయి కొట్టే, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, ఆర్డీవో జగదీ శ్వర్‌రావ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో అధికారులకు ప్రజలు సహకరించాలి

హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసుకున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ఖానాపూర్ మే 15 (ప్రజాజ్యోతి )**జనగణన ప్రక్రియలో భాగమైన హౌస్ లిస్టింగ్ జాబితా తయారీకి జనగణన సిబ్బందికి, ప్రజలంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపులో జనగణనలో భాగంగా, తన నివాసానికి సంబంధించి, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ భవేశ్ మిశ్రా స్వయంగా పూర్తి చేసుకున్నారు. ముందుగా తాను ఆన్ లైన్ లో పూర్తి చేసుకున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలు, జనగణన సిబ్బందికి తెలియజేశారు. ఆ వివరాల ఆధారంగా, అధికారులు కలెక్టర్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.కలెక్టర్ నివాస గృహ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసిన వారిలో సూపర్వైజర్ బి. రాజేందర్, ఎన్యుమరేటర్‌లు హిమబిందు, నాగలత, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారవేదిక ప్రజా దర్బార్

ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ ప్రజలకు ఎప్పు డు ఏ అవర మొచ్చినా తాను అండగా ఉంటానని వారి సమ స్యల పరిష్కారం కోసమే ప్ర జాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఆ దిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని తన క్యాంపు కార్యాల యం లో ఏర్పాటు చేసిన ప్ర జాదర్భార్ కు ఆయన తన స తీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డితో కలిసి హాజరయ్యారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలనుండి తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కా ర్యకర్తలు ప్రజాదర్బార్ లో త మ సొంత సమస్యలు , గ్రామ సమస్యలు, వార్డు, కాలనీలస మస్యలను వారి దృష్టికి తె చ్చారు. తమ సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. ప్రజాదర్బార్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అప్లికేషన్ల డాటాను ఎప్పటికప్పుడు భద్రపరిచి క్లీయరెన్స్ అప్డేట్ తెలుసుకునే అవకాశముందన్నారు.ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం శాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అందించవచ్చన్నారు. వాటి పరిష్కారం కోసం తన శాయ శక్తులా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## 2 న ఆదిలాబాద్ కు సిఎం రేవంత్ రెడ్డి రాక

**సీయం సభను విజయవంతం చేయండి**

**ఆదిలాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15,** (ప్రజా జ్యోతి)తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ కు రానున్నారని, ఈ సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనను న్నారని,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ఇక్కడ నుండే మొదలు పెడతారని అన్నారు. ఆయనతో పాటు గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు ఇతర మంత్రులు హాజరు కానున్నార ని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు ఈ బహిరంగ జభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కలిసికట్టుగా పని చేద్దాం

**మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన కంది శ్రీనివాస్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15,** (ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గంలో రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఇటీవల ఆదిలాబాద్ వ్య వసాయ మార్కెట్ కమిటీ చై ర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి న బోరంచు శ్రీకాంత్ రెడ్డి గురు వారం రాత్రి ప్రజాభవన్‌లో కంది శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి కూడా కంది శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత ఎమ్మెల్యే ఎన్నికల్లో తన విజయం కోసం శ్రీకాంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పనిచే శారని కొనియాడారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన శ్రీ కాంత్ రెడ్డికి రైతుల సమస్య లపై పూర్తి అవగాహన ఉంద ని, అలాంటి వ్యక్తికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు రావడం సంతోషకరమని పేర్కొన్నారు.రాబోయే ప్రతి ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** ఆఖరి గింజవరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం ఆ యన తన సతీమణి కంది మౌ నా శ్రీనివాస రెడ్డితో కలిసిక్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జొన్న రైతులె వరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతుల విషయాన్ని తాను సీయం రేవంత్ రెడ్డి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకె ళ్లినట్టు తెలిపారు. చివరిగింజ వరకు ప్రభుత్వం కొంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు రై తులు పాల్గొన్నారు.

## మండుటెండలో మారుమూల ప్రాంతం ఆత్నాం గూడలో ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటన

**సంబురపడ్డ ఆదివాసులు**

**బ్యాండు మేళాలతో ఘన స్వాగతం**

**చెప్పింది చేస్తా - చేసేదే చెప్తా**

**నా ప్రజల కోసం ప్రకృతిని లెక్క చేయను**

**పిలిచిన ప్రతీ పిలుపుకు పలక రిస్తా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** తాంసి మండలంలోని మారు మూల ప్రాంతమైన ఆత్నాం గూడ గ్రామంలో శుక్రవారం మి ట్ట మధ్యాహ్నం మండు టెండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సవారీ షెడ్డును ఎమ్మెల్యే ప్రారం భించారు. తమ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కిఆత్నాం గూడ ఆదివాసులు బ్యాండు మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ నా ప్రజల పిలుపే నాకు ముఖ్యం, వారి కొరకు ప్ర కృతిని లెక్కచేయనని అన్నారు. మారుమూల గ్రామమైన ఆత్నాం గూడ గ్రామ ప్రతీ స మస్యను విన్నాను,కచ్చితంగా మళ్ళీ వస్తానని వాటిని సా ధ్యమైనంత త్వరగా పరిష్కరి స్తానని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో రూ. 10 లక్షలతో షెడ్డు నిర్మాణం చే యడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఆట్నం గూడ గ్రామస్తులు గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. వారికి ఆనాడు హామీ ఇచ్చాను, గ్రామ పంచా యతీగా చేసి హామీ నెరవేర్చు కున్నాను. తప్పకుండా గ్రామ స్తులు తెలిపిన కోరికలను దశల వారిగా నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన మండలాధ్యక్షులకు కంది శ్రీనివాస రెడ్డి సత్కారం



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)**దకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీ వలే జిల్లాలోని వివిధ మండ లాలకు నూతన అధ్యక్షులను నియమించిన విషయం విధి తమే.ఈ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను శుక్రవారం ఆది లాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివా సరెడ్డి ఘనంగా సన్మానించారు. జైనథ్, భోరజ్, బేల మం దలాల నూతన అధ్యక్షులుగా గడ్డం జగదీశ్వర్ రెడ్డి ,బత్తుల శ్రీనివాస్, రూప్ రావులు నియమితులు కావడం సంతోషంగా ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా సత్కరించారు. ఎన్నోఏళ్లుగా వారు ఆయా మండలాలలో పార్టీ కోసంకష్టపడుతున్నారన్నారు. వారి కష్టానికి తగిన గుర్తింపుల భించిందన్నారు. అంతా కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతంగా తయారు చేస్తామన్నారు. వచ్చే ఎన్ని క లేవైనా గెలుపే లక్ష్యంగా ముందడుగు వేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలతో పాటు పట్టణ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లే కుం డా ప్రత్యేక చర్యలు

**రైతులతో మాట్లాడి సమస్య లు, మార్కెట్ సదుపాయాల పై ఆరా తీసిన మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి)** రైతులు పండించిన జొన్న పం టను త్వరితగతిన కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా ప్రత్యే క చర్యలు తీసు కుంటున్నామని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట దిగుబడి, కొనుగోలు ప్రక్రియ, మార్కెట్‌లో కల్పి స్తున్న సదుపాయాలపై రైతులను అడిగి వివరాలు సేకరించారు. రైతులకు అవసరమైన సౌ కర్యాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. జొన్నల కొనుగోలు ప్రక్రియలో గన్ని బ్యాగుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం టెంట్లు, చల్లటి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు లకు ఇబ్బందులు లేకుండా కొ నుగోలు కేంద్రాల సంఖ్యను పెంచుతున్నామని,అందులో భాగం గానే శుక్రవారం కజ్జర్ల, జరి, భీంపూర్ గ్రామాల్లో కొత్త కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వెల్లడించారు.షెడ్యూల్ ప్రకారం రైతులు మార్కెట్ యార్డుకు జొన్నలను తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చందు నాయక్ తండ గ్రామం సందర్శించిన ఎంపీడీవో బృందం



**ఖానాపూర్ మే 15( ప్రజాజ్యోతి)** ఖానాపూర్ మండలంలో పలు గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాల వారోత్సవాల్లో భాగంగా ఎంపీడీవో రాథోడ్ రాధా ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని చందు నాయక్ తండ గ్రామపంచాయతీలో శుక్రవారం సందర్శించిపలు సమస్యలను తెలుసుకొని సర్పంచ్ కు వివిధ రకాల కథల పుస్తకాలు నోట్బుక్లను అందజేశారు ఈ సందర్భంగా నర్సరీలను ఇద్దరమ్మా నిర్మాణాలను తనిఖీ చేశారు సర్పంచ్ స్థానిక కార్యదర్శి జి పి ఓ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు సెలవుల్లో పాఠశాలలో కళాశాల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులను వాగుల్లో వంకల్లో చెరువు,గోదారి ప్రాంతాలకు పంట చేల్లకు విద్యుత్ వైర్లు చెడిపోయిన కిందపడిన వాటి చుట్టూ తిరగనియ్యారాదని ఎంపీడీవో రాధా ఎంపీ ఓ రత్నాకర్ రావులు గ్రామ పెద్దలకు సర్పంచ్ పాలకవర్గాలకు తెలియజేశారు

## జీసీసీ ఆధ్వర్యంలో 5 జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో ఐదు జొన్నల కొనుగో లు కేంద్రాలను జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత నియోజకవర్గ శాసనస భ్యులు ప్రారంభించారు. శుక్రవారం బజర్ హత్నూరు మం డలంలోని దేగాం, గుడిహత్నూర్ మండల కేంద్రంలోని లక్ష్మి జీన్నింగ్ మిల్ లో, తలమడుగు మండల లో ఝరి, భీంపూర్ మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ శాసన స భ్యులు అనిల్ జాదవ్ ప్రారంభించారు.బోరజ్ మండలం లోని పిప్పర వాడ గ్రామంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యు లు మాట్లాడుతూ రైతులు త మ పంటను సొంత గన్ని సం చుల్లో తెచ్చుకోవాలని సొం తంగా గన్ని సంచులు తెచ్చు కున్న వారికి 22 రూపాయలు ఒక్కో సంచికి ప్రభుత్వము అదనంగా రైతు ఖాతాలో జ మ చేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రై తులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చే స్తామని అధికారులు తెలియ జేశారు. జిల్లాలో గిరిజన సహ కార సంస్థ మొదటిసారి కొను గోలు కేంద్రాలు ప్రారంభించింద ని అధికారులు, రైతులు సమ న్వయంతో రైతుల పంటను కొనుగోలు చేసి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో గిరి జన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కు మార్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మ న్ శ్రీ మల్లెపూల నర్సయ్య, వివిధ ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు, కార్యదర్శులు, వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు, జీసీసీ మేనేజర్లు జాదవ్ రమేష్, ఇస్తారి, ఆయా మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, జీసీసీ సి బ్బంది పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, మే 15 (ప్రజాజ్యోతి) :**నేరడిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో, పీఏసీఎస్ నేరడిగొండ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులను (బార్దాన్లను) ప్రభుత్వం వెంటనే తగిన సంఖ్యలో సరఫరా చేయాలని ఆయన కోరారు. అనంతరం జొన్నలు తీసుకువచ్చిన రైతును ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, పీఏసీఎస్ బాధ్యులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవొద్దంటూ వామపక్ష పార్టీల రాస్తారోకో



**వామపక్ష పార్టీల ఆందోళనలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** జాతీయ ఉపాధి హామీ పథకా నికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు కోత పెడుతూ పథకాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామిక చర్య అని ఆ యన ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకా న్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వ ర్యంలో శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడ రహదారిపై నిర్వహించిన రాస్తారో కార్యక్రమంలో ఆ యన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ దేశ ప్రజల గుండెల్లో మహాత్మా గాంధీ పేరు చిరస్మరణీ యమై నిలిచిపోయిందని, ఎవరూ ఆ పేరును చెరపలేరని అన్నారు. అప్పటి ప్రధాని డాక్ట ర్ మన్మోహన్ సింగ్ నాయక త్వంలో గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 100 రోజుల ఉపాధి కల్పించేందుకు ప్రవే శపెట్టిన ఈ పథకం కోట్లాది కు టుంబాలకు అండగా నిలిచిం దన్నారు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఉపాధి హామీ పథకానికి క్రమంగా నిధులు తగ్గి స్తూ వస్తోందని ఆరోపించారు. పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని, ఇది పేదలు,కూలీల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బీజేపీ తెరలేపిందని, మనుస్మృతి అమలు చేయాలనే పన్నాగంతో ముందుకు సాగుతోందని విమర్శించారు. లౌకికవాద దేశంలో మోదీ, అమిత్ షా పప్పులు ఉడకవని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామీణ కూలీలు, ప్రజాసంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి 10 వేల పోటీ పరీక్షల పుస్తకాలు అందజేసి

**ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్**



**ఖానాపూర్ మే 15 (ప్రజా జ్యోతి )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ గ్రంథాలయంలో విద్యా వారోత్సవాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాజీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్ సొంతంగా 10 వేల రూపాయల ఖర్చులతో పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను గ్రంథాలయానికి బహుకరించారు ఈ సందర్భంగా లైబ్రరియన్ పృథ్వీ మండల విద్యాధికారి సంధ్యారాణి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఆ సూరి రమాదేవి బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి అంకం మహేందర్ 12వ వార్డ్ కౌన్సిలర్ తొడసం ఇందిరా, మేష సతీష్ తదితర పాఠకుల సమక్షంలో పుస్తకాలను అందజేసారు లైబ్రరీ పొందపరచిన పుస్తకాలను చదివి పోటీ పరీక్షలకు వచ్చే విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయి పోటీ పరీక్షల్లో నెగ్గి ఉన్నత పదవులు ఉద్యోగాలు సంపాదించాలని పుస్తక ధాత వల్గోట్ కిషన్ అన్నారు

## కుల వ్యవస్థను నిర్మూలించాలన్నదే నా వ్యాఖ్యల ఉద్దేశం

సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్న వేళ తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, నటుడు ఉదయనిధి స్టాలిన్ వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని, ప్రజలను అగ్ర, నిమ్న కులాల పేరుతో విభజించే వ్యవస్థను మాత్రమే నిర్మూలించాలన్నది తన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎవరూ ఆలయాలకు వెళ్లొద్దు అని చెప్పడం తన ఉద్దేశం కాదని వివరించారు. ఆలయాలతో పాటు సమాజంలో ప్రతీ ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసినా తాను భయపడే వ్యక్తిని కాదని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంటానని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. పెరియార్, అంబేద్కర్, అన్నా, కలైంగర్ సిద్ధాంతాల గురించి కూడా తాను అసెంబ్లీలో మాట్లాడానని తెలిపారు. దేవుడిపై ఉండే నమ్మకానికి తాము వ్యతిరేకం కాదన్న ఉదయనిధి, అసమానతలను, అణచివేతను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా మంగళవారం అసెంబ్లీలో సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఉదయనిధి వ్యాఖ్యానించారు. అది మనుషులను కులం పేరుతో విభజిస్తుందని పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యలో భారీ మార్పులు

**హైదరాబాద్ :** ఇంటర్ విద్యలో కీలక మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. 2026– 27 విద్యాసంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమలు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. మొత్తంగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. సైన్స్ విద్యార్థులకు గతంలో ఉన్న 30 మార్కుల ప్రాక్టికల్స్ విధానాన్ని రెండు సంవత్సరాలకు విభజించింది. ఇకపై ఇంటర్ మొదటి సంవత్సరంలోనూ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీకి ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు ఫస్ట్ ఇయర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులు కేటాయించనున్నారు. గణితంలోనూ యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. గణితంలో 75 మార్కులకు బదులు 60 మార్కులకు ఫైనల్ (థియరీ) పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్నల్ అసెస్మెంట్‌కు ఒక్కో ఏడాదికి అంటే ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌కు 15 మార్కులు చొప్పున కేటాయించనున్నారు. అదేవిధంగా హ్యూమానిటీస్‌లో కూడా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌కు 20 మార్కులు కేటాయిస్తారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాస మల్ల అశోక్



**ఖానాపూర్ మే 15 (ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాస మల్ల అశోక్ ప్రకటనలో డిమాండ్ చేశారు ఒకవైపు పెట్రోల్ వినియోగం తగ్గించాలని చెబుతూనే మరోవైపు మోడీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలను పెంచుతూ పేద, మధ్యతరగతి వాహన దారులపై తీవ్ర భారం కలిగి అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, దీంతో సామాన్య ప్రజల జీవనోపాధి కష్టతరంగా మారిందన్నారు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలనువెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాస మల్ల అశోక్ హెచ్చరించారు

## కేజీబీవీ పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎంపీ శంకుస్థాపన



**లక్ష్మణ చాంద, మే 15 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శుక్రవారం రోజున శంకుస్థాపన చేశారు. ఇందులో 38 లక్షల నాబార్డ్ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు రావులరామ్ నాథ్, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, బొమ్మెన రవి, డి ఈ ఓ భోజన్న, డిఇ గంగాధర్, ఏఇ ఆంజనేయులు, కేజీబీవీ ఎస్ ఓ నవిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పని చేస్తున్న పలువురు సిఐల బదిలీలు

**ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గత కొం తకాలంగా పనిచేస్తున్న పలువురు సీఐ లను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదిలాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా కే ఫణిధర్, మావల ఇన్స్పెక్టర్ గా బిడి ప్రేమ్ కు మార్, ఆదిలాబాద్ రూరల్ సీఐగా రహీం పాషా, మావల సీఐ కర్ర స్వామిని వరంగల్ కమిషనరేట్ బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆర్జీయూకేటీ లో ఘనంగా 'విద్యా వారోత్సవాలు' 100 లాప్‌టాప్‌లు అందజేశారు



**బాసర మే 15 (ప్రజాజ్యోతి)**రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసరలో శుక్రవారం విద్యా వారోత్సవాలు ఐదవ రోజు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. విశ్వవిద్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఉదయం: సిబ్బందికి రాగి జావ పంపిణీ.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారోత్సవాల్లో భాగంగా ఉదయం సిబ్బందికి ఆరోగ్యదాయకమైన 'రాగి జావ' పంపిణీ చేశారు. ఎస్.ఏ.సి (సాజా) ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓ.ఎస్.డి ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ పాల్గొని సిబ్బందికి జావను అందజేశారు. ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.

**మధ్యాహ్నం: విద్యార్థుల కోసం 100 లాప్‌టాప్‌ల అందజేత**

మధ్యాహ్నం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీమతి ఎన్. భవాని శ్రీ (ఐఏఎస్ అధికారిజాతీయ పసుపు బోర్డు కార్యదర్శిముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీబీఎస్ (ఇండియా) టెక్నాలజీ సర్వీసెస్ సహకారంతో, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన 100 లాప్‌టాప్‌లను ఆర్జీయూకేటీ విద్యార్థుల అవసరాల కోసం యూనివర్సిటీ అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా భవాని శ్రీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు చేరువైనప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. నిర్మాణ్ సంస్థ ప్రతినిధి అనురాధ పుల్ల మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, బాసర విద్యార్థులకు తోడ్పడడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారులు వి. సుధాకర్, పి.వి. జై కిరణ్, డీబీఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిస్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు:**

వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉద్యోగుల కుటుంబ సభ్యులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డా. కొత్తపల్లి రాములు, డా. ఆర్. అజయ్ కుమార్, డా. బి. బాలకృష్ణ పద్య పఠనం చేయగా.. బి. వజ్రాంశు, సురేష్ వీణ వాయిద్యంతో అలరించారు. కె. స్రవంతి, బసవ శేఖర్, రాయల సతీష్, డా. జి. శంకర్, శ్రీలక్ష్మి గానం శ్రోతలను ఆకట్టుకుంది. భార్గవ్, నవీన్ కుమార్, డా. వెంకటరమణ, నాగలక్ష్మి బృందాల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ.. వారోత్సవాల ద్వారా సిబ్బంది లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు, దాతల సహకారంతో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడం సంతోషదాయ కమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని దళిత సామాజిక వర్గాల ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను గుర్తించి, వా టిని యుద్ధ ప్రాతిపదికన పరి ష్కరించడమే జిల్లా యంత్రాం గం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శు క్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన ప్ర త్యేక సమీక్షా సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దళిత సంఘా ల ప్రతినిధులు, ప్రజలు తమ సమస్యలను సమావేశంలో తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధా నంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కే సుల నమోదు, విచారణలో వేగం పెంచాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అదేవిధంగా, దళితులకు కేటాయించిన భూముల వివా దాలను పరిష్కరించాలని, ఎస్సీ కాలనీలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ, రక్షిత మంచినీటి స రఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి జాప్యం జరగకూడదని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల విద్యావకాశాలు, హాస్టళ్ల నిర్వహణ, బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ము ఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణం, విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై స్పంది స్తూ, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి సమస్యల తీవ్రతను బట్టి తక్షణ పరిష్కారం చూ పాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన పరిధిలో ఉన్న స మస్యలను బాధ్యతాయుతం గా పరిష్కరిస్తూ, ప్రభుత్వ ప థకాలు అట్టడుగు వర్గాలకు చేరువయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వ హిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించా రు.అనంతరం మెగా జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.సునీత కుమారి, జిల్లా సంక్షేమ అ ధికారి మిల్కా, ఈడి మనోహ ర్, వివిధ శాఖల జిల్లా అధికా రులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు



ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ అసెంబ్లీ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకురా లు కావేటి జ్యోతి ఆధ్వర్యంలో 49వ వార్డు భుక్తాపూర్ కు చెం దిన కాలనీ వాసులు బీజేపీ, బీఆర్ ఎస్ నుండి శుక్రవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో పార్టీలో చేరారు. అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి వారందరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. రేవంత్ రెడ్డి నాయ కత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పో తుందన్నారు. అందుకే ఇతర పార్టీల నుండి ఆకర్షితులై త మ పార్టీలో చేరుతు న్నారన్నారు. రానున్న ఎన్నికలలో మరో మారు రేవంత్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడడం అలాగే రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే నాయకులు కార్యకర్తలుగా తమ లక్ష్యమన్నారు. అందరూ పార్టీ విజయం కోసం కష్ట పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ వై జంక్షన్ వద్ద నేడు రేపు ఉర్సు ఉత్సవాలు




ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి) నిర్మల్ గ్రామీణ ప్రాంత కడ్తల్ వై జంక్షన్ వద్ద హజరత్ స య్యద్ ఇస్మాయిల్ షా ఖాద్రి, హజరత్ షేక్ ఖాదర్ బాషా ఖాద్రి వారి ఉర్సు ఉత్సవాలు, ఖవ్వాలి కార్యక్రమాలు శని వారం, ఆదివారం నిర్వహిస్తు న్నట్టు దర్గాహ్ పిఠాదిపతి హ జరత్ ఇష్తేఖార్ పాషాఖాద్రి శుక్రవారం తెలిపారు. ఈ కా ర్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తు లు హాజరు అయి విజయవంతం చేయాలని హాఫిజ్ మూసఖాద్రి నిర్వాహకు లు తెలిపారు. ఇందులో ఇసాక్ అలీ ఖాద్రి, ఇంతియాజ్ అలీ ఖాద్రి,ల తీఫ్, షేక్ అసద్ పాషాఖాద్రి తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో భోజన్న



లక్ష్మణ చాంద, మే 15 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రో జున జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న సందర్శిం చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పాఠశాల పరిస్థితిని డిఈఓ కి వివరించారు. స్పందించిన డి ఈ ఓ ఈ సమస్యను ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పురాతన స్థితికి చేరిన భవనానికి మరమ్మతుల కోసం, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పనులను వేరే కాంట్రాక్టర్లకు అప్పగించి పాఠశాల పనులు పూర్తిచేసేలాగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ ఎంపీపీ అద్వాల రమేష్, బిజెపి మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేరడిగొండ పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**-దాబాల్లో గంజాయి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**



నేరడిగొండ మే 15 ( ప్రజా జ్యోతి) : మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శు క్రవారం మధ్యాహ్నం నేరడిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది చేస్తున్న విధులపై, పోలీస్ స్టేషన్లో నమోదవుతున్న కేసుల వివరాలను, కేసుల పరిశోధనపై చేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటగా నూతనగా తెలంగాణ స్పెషల్ పోలీస్ వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వంటగదిని మరియు పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు కు కేటాయించిన గ్రామాన్ని సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా, నిర్వహించకుండా చర్యలు చేపడుతూ విపిఓ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ఎలాంటి సమా చారన్నైనా నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు అందించాలని తెలిపారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు ఉన్నత స్థానాన్ని కల్పించే విధంగా విధులను నిర్వర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే ప్రతి ఒక్క సిబ్బందికి సమానమైన విధులను కేటాయించేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను ప్రతివారం పర్యవేక్షిస్తూ మండల పరిధిలో ఎలాంటి మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా గంజాయి లేకుండా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది సమాజ శ్రేయస్సుకై కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానితుల్ని, నేరస్థులను వేలిముద్రలను సేకరించి పరిశీలించాల ని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేస్తూ బాధితులకు భరోసాని అందించాలని తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది కష్టపడుతూ నిజాయితీతో విధులను నిర్వర్తించాలని సూచించారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న తెలియజేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టు తనిఖీ బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏడు చెక్పోస్టులు ఏర్పాటు చేయగా అందులో ఐదు అంతర్రాష్ట్ర చెక్ పోస్టు ఉండడం జరిగింది. చెక్ పోస్టులలో ఒకటైన మండలం రోల్ మామడ చెక్పోస్ట్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అనుమతులు లేకుండా సరైన పత్రాలు లేకుండా ఎలాంటి పశువులను అనుమతించవద్దని ముఖ్యంగా ఆవుల తరలింపు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. 24 గంటలు అప్రమత్తతతో వ్యవహరించాలని ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి లింగంపల్లి పావని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దాబా లలో ఆకస్మిక తనిఖీలు దాబాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించడం, విక్రయించడం, గంజాయి, మాదకద్రవ్యాలు ఇలాంటి వాటిని విక్రయించడం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డుపై పార్కింగ్ జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి దాబాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



లక్ష్మణ చాంద, మే 15, (ప్రజా జ్యోతి)లక్ష్మణ చాంద మండలానికి చెందిన ఆయా గ్రామాల 120 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎంపీ గోడం నగేష్ శుక్రవారం రోజున స్థానిక రైతు వేదికలో లబ్దిదాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న తులం బంగారం హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల్లో అలవికాని బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థులను సైతం ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అద్వాల రమేష్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, తిరుపల్లి సర్పంచ్ బొమ్మెన గిరిజ రవి, డీఈఓ భోజన్న, ఎమ్మార్వో సరిత, డిఇ గంగాధర్, ఏఈ ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** జిల్లాలో జొన్నల కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జిల్లా క లెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియపై శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జొన్నల కొనుగోళ్లలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చే యాలని ఆదేశించారు. ము ఖ్యంగా కొనుగోలు కేంద్రాల వ ద్ద రైతులకు అవసరమైన కనీ స వసతులు, సదుపాయాల ను కల్పించాలని, రవాణాకు సంబంధించిన వాహనాల (ట్రా న్స్‌పోర్ట్) లభ్యత హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని శా ఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి గజా నంద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్కెఫెడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్ కేసు

## ప్రధాన నిందితుడు అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఒక ప్రొఫెసర్‌ను పుణెలో కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) శుక్రవారం అరెస్టు చేసింది. 'మహారాష్ట్రలోని లాతూరు ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి రసాయన శాస్త్రంలో నిపుణుడు. ఆయన గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం పుణెలో నివసిస్తున్నారు. నీట్ ప్రశ్నపత్రాలను చూడడానికి ఆయనకు యాక్సెస్ ఉంది. అయినప్పటికీ ఆయన తన సొంత ఇంటిలోనే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు నిర్వహించినట్లు సీబీఐ దర్యాప్తులో తెలిసింది' అని సీబీఐ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఓ ఉన్నతాధికారి మాట్లాడుతూ, "ఈ కేసులో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సాయంతో ప్రొఫెసర్ కులకర్ణి 2026 ఏప్రిల్ చివరి వారంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి, తన కోచింగ్ సెంటర్‌లో చేర్చుకున్నారు. తరువాత నీట్-యూజీ పరీక్షలో వచ్చే ప్రశ్నలను, వాటి ఆప్షన్లను, సరైన సమాధానాలను స్వయంగా డిక్టేట్ చేశారు. ఆయన చెప్పిన ప్రశ్నలను విద్యార్థులు తమ నోట్‌బుక్స్‌లో చేతిరాతతో రాసుకున్నారు. మే 3వ తేదీన జరిగిన నీట్-యూజీ అసలు పరీక్ష పత్రంతో ఈ నోట్స్ అచ్చుగుద్దినట్లు సరిపోలింది" అని పేర్కొన్నారు. కాగా, మనీషా వాఘ్మారేను సీబీఐ మే 14న అరెస్టు చేసింది.

## ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ

ఐదు దేశాల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ శు క్రవారం అబుదాబి బయలుదేరారు. మే 15-20 వరకు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో పర్యటించనున్నారు. ఆయా దేశాలతో వాణిజ్యం, సాంకేతికత, ఇంధనం, ఆవిష్కరణలు, హరిత వృద్ధి వంటి రంగాలలో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు చర్చలు జరపనున్నారు. అలాగే యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో భారత్ సంబంధాలను మరింత పటిష్ఠం చేయనున్నారు. ఆరు రోజుల పాటు ప్రధాని మోదీ విదేశాల్లో పర్యటించనున్నారు.

**యూఏఈతో పర్యటనతో స్టార్ట్**

ప్రధాని మోదీ మే 15న యూఏఈ పర్యటనతో తన విదేశీ యాత్రను ప్రారంభిస్తారు. అక్కడ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను కలుస్తారు. నెహ్యాన్‌తో ఇంధన సహకారం,

# భూ కబ్జాలు, నకిలీ పత్రాలు సృష్టించే ముఠాపై మావల పోలీసులు ఉక్కుపాదం

**మరొక నిందితురాలు అరెస్ట్ --**

**నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు స్వాధీనం**

**నిందితురాలు మాజీ కౌన్సిలర్ భార్య**

**మావల సీఐ కర్ర స్వామి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్‌కే కాలనీ ప్రాంతంలో ఖాళీ స్థలాలను లక్ష్యంగా చేసుకొని భూ కబ్జాలు, నకిలీ పత్రాల సృష్టి, అక్ర మ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతు న్న ముఠాపై మావల పోలీసు లు కీలక చర్యలు చేపట్టారు. ఈ కేసులో భాగంగా షబాను న్నీసా (36) అనే మహిళను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని మావల సీఐ కర్ర స్వామి తెలిపారు. రుయ్యాడి గ్రామానికి చెందిన దొనకొండ బేబీతాయ్ ఫిర్యాదు మేరకు, ఆమెకు చెందిన ప్లాట్ నెం.49, 50లను నకిలీ మున్సిపల్ రికార్డులు, కట్టుకథల లింక్ డాక్యుమెంట్లతో అక్రమంగా ఆక్ర మించి, అసలు యజమానుల ను బెదిరించినట్లు కేసు నమో దు చేశారు. దర్యాప్తులో మాజీ కౌన్సిలర్ పైక్ రావు ఆనంద్, సద్దాం హుస్సేన్, లంఠిలే సం తోష్, బోదకుంట రాజు, షేక్ షాదుల్లా తదితరులు ఖాళీ స్థ లాలను గుర్తించి, నకిలీ పత్రా లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేష న్లు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. మావల ఇన్‌స్పెక్టర్ కె. స్వామి ఆధ్వర్యంలో చేపట్టి న దర్యాప్తులో, శ్రీ నిలయం అ పార్ట్‌మెంట్ వద్ద షబానున్నీసాను అదుపులోకి తీసుకుని వి చారించగా, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాల తయారీలో తన పాత్ర ను అంగీకరించింది. ఆమె వద్ద నుంచి డాక్యుమెంట్ నెం.568 5/2023కు సంబంధించిన నకిలీ సేల్ డీడ్‌ను స్వాధీనం చే సుకున్నారు. ఈ ముఠాకు సం బంధించి మరికొందరు నింది తులు ఇదివరకే అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్నారు. రెవె న్యూ, మున్సిపల్ శాఖల ధృ వీకరించిన రికార్డుల ఆధారం గా బాధితుల అసలు యాజ మాన్యాన్ని పోలీసులు నిర్ధా రించారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

మావల, కేఆర్‌కే కాలనీ పరి సర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు కలిగిన యజమానులు తమ ఆస్తులను తరచుగా పరిశీలిం చుకోవాలని, ఈసీ మున్సిపల్ రికార్డులను తనిఖీ చేసుకోవాలని సూచించారు. భూ కబ్జాలు, నకిలీ పత్రాలు, బెదిరింపులకు గురైన వారు భయపడ కుండా మావల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలి పారు. బాధితులకు పూర్తి రక్షణ కల్పించి, నిందితులపై కఠి న చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

# ఆధునిక సాంకేతిక ద్వారా గిరి జనులకు స్థిరమైన జీవనోపాధి

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ**

**ఏపీవో జనరల్ జాదవ్ వసం తరావు**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి)** ఆధునిక సాంకేతిక ద్వారా గిరిజన సమాజాలలో డిజిట ల్ అవగాహన, ఆవిష్కరణ లు, పారిశ్రామిక అభివృద్ధి, స్థిరమైన జీవనోపాధి అవకాశా లను ప్రోత్సహించడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ఏపీఓ జనరల్ జాదవ్ వసంతరావు తెలిపారు. జనజాతీయ గరిమా ఉత్సవ్ -- 2026లో భాగంగా అభివృద్ధికి సాంకేతికత ఒక ప్రేరక శక్తి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ట్రైఫెడ్ ఆధ్వర్యం లో గిరిజన సంక్షేమ శాఖ సమ న్వయంతో ఆదిలాబాద్ జిల్లా- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రధాన కార్యాల యంలో ఎ.ఐ. ఠ డిజిటల్ అవగాహన, గిరిజన పారిశ్రామి కోత్పత్తి, ఉత్పత్తుల బ్రాండింగ్, వి డి వి కె అనుసంధానం అంశాలపై ఏర్పాటు చేసిన ప్ర త్యేక శిక్షణ శిబిరానికి హాజర య్యారు. ఈ సందర్భంగా ఏపీ వో జనరల్ జాదవ్ వసంతరా వు మాట్లాడుతూ సాంకేతిక ఆధారిత చర్యల ద్వారా గిరిజన సమాజాలలో స్థిరమైన జీవ నోపాధి అవకాశాలను ప్రోత్స హించడం జరుగుతుందని తె లిపారు. శిబిరంలో సుమారు 50 మంది పి వి టి జి, వి డి వి కె సభ్యులు పాల్గొని, ఆర్గా నిక్ ఆహార ఉత్పత్తులు, మ హువా గింజల నూనె, తూర్ దాల్, సంప్రదాయ పచ్చళ్ళు వంటి వివిధ గిరిజన ఉత్పత్తు లను ప్రదర్శించడం జరిగిందని, ఈ ఉత్పత్తులు గిరిజన స మాజాల సంప్రదాయ జ్ఞానం, స్థిరమైన జీవన విధానాలను ప్రతిబింబించాయని తెలిపారు. సాంకేతిక సెషన్‌ను క్లావెరి ట్ సంస్థ ఆధ్వర్యంలో ఎ. ఐ. సాధనాలు, కాన్వా వంటి డిజి టల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియో గంపై సమగ్ర అవగాహన కల్పి స్తూ, గిరిజన ఉత్పత్తుల బ్రాం డింగ్, ప్యాకేజింగ్ రూపకల్ప న, డిజిటల్ మార్కెటింగ్, ప్ర చారం, ఆధునిక సాంకేతికత ద్వారా గిరిజన కళాకారుల ఉ త్పత్తులకు మార్కెట్ విస్తరణ, బ్రాండ్ గుర్తింపు, స్థిరమైన పా రిశ్రామిక అవకాశాలపై వివ రించడం జరిగిందని తెలిపా రు. సంప్రదాయ గిరిజన కళ లు, ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేయడం ద్వా రా గిరిజన సమాజాల ఆదా య వృద్ధి, స్వయం సమృద్ధి, స్థిరమైన అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలిపారు. ఈ కా ర్యక్రమం వికసిత్ భారత్ 20 47 దిశగా గిరిజన జీవనోపాధి బలోపేతానికి ట్రై ఫెడ్ తీసు కుంటున్న కట్టుబాటును ప్రతి బింబి స్తుందని తెలిపారు. డిజిటల్ సాక్షరత, సోషల్ మీడి యా ప్రచారం, ఈ-కామర్స్ అవకాశాలు, వినూత్న బ్రాండిం గ్ పద్ధతులు, వన్ ధన్ వ్యవస్థ లో విలువ ఆధారిత ఉత్పత్తి అభివృద్ధిపై అవగాహన కల్పిం చడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తుల లేబుల్స్, ప్యాకేజిం గ్, ప్రచా ర పదార్థాల రూపకల్పన కోసం సులభమైన డిజి టల్ సాధనాలపై ప్రాక్టికల్ ప్రద ర్శనలు నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పి.వి.పి.జి. అధికారి భాస్కర్, పెసా సమన్వయకర్త వసంత రావు, జె.డి.ఎం. నాగ భూషణ్, ట్రై ఫెడ్ ప్రతినిధు లు ఎస్.జి. చలవాడి, డిప్యూ టీ మేనేజర్ కె. రాంబాబు, అ సిస్టెంట్ మేనేజర్ వెంకట సా యిరామ్, క్లావరిట్ సంస్థ ప్రతి నిధి మణికంఠ స్వామి, సం బంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.